అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 14 అక్టోబర్ 2022 పేజీలు : 04

## అండగా ఉంటాం.. అధైర్య పడొద్దు

-జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి





సహాయక శిబిరంలోని వారితో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో**

వరద ప్రభావం ఎదుర్కొంటున్న ప్రాంతాల ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం అండగా వుంటుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మూడవ రోడ్డులోని జీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సహాయక శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. శిబిరంలో వున్న వారికి కనీస వసతులు ఏర్పాటు చేశామన్నారు. సమయానికి భోజనం, చిన్నపిల్లలకు పాలు, శిబిరంలో వైద్యసేవలు అందించేందుకు డాక్టర్లు, పరిశుభ్రంగా వుంచేందుకు పారిశుద్ధ్య కార్మికులను అందుబాటులో వుంచామన్నారు. జీఆర్ ఫంక్షన్‌హాల్‌లోని సహాయక శిబిరం పరిశీలన అనంతరం నడిమి కాలువ మీదుగా సుందరయ్యకాలనీని సందర్శించారు. సుందరయ్యకాలనీలో అప్పటికే సహాయక చర్యల్లో పాల్గొన్న మంత్రి ఉషాశ్రీచరణ్‌తో రానున్న రోజుల్లో కార్యాచరణపై చర్చించారు. నీటి ప్రవాహం తగ్గిన తరువాత ప్రభుత్వం ప్రకటించిన తక్షణ సాయం 2 వేల రూపాయలను ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి అందిస్తామన్నారు. 17వతేదీ వరకు వర్షసూచన వున్నందున కాలనీవాసులకు సియోన్‌పురం ప్రాథమిక పాఠశాలలో భోజన వసతి ఏర్పాటు కొనసాగిస్తామన్నారు. అంతకుముందు నడిమి కాలువ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీతతో మాట్లాడి బాధితులకు అండగా వుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ మధుసూదన్, మున్సిపల్ కమీషనర్ భాగ్యలక్ష్మి, తహాశీల్దార్ శ్రీధర్‌మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలకు వెళ్లండి

**- అర్బన్ ఎమ్మెల్యే అనంత - వరద ప్రాంతంలో ఎమ్మెల్యే అనంత విస్తృత పర్యటన**



జిల్లా ఎస్‌పితో కలిసి వరద ప్రాంతంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం సిటీ, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

వరద ప్రభావంతో నష్టపోయిన బాధితులు ఎవరూ అధైర్యపడద్దని అన్ని విధాల ఆదుకుంటామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బాధితులకు భరోసా కల్పించారు. నగరం మీదుగా వెళుతున్న నడిమి వంక భారీ వర్షాలతో ఉప్పొంగి నగరంలోని అనేక కాలనీలను ముంచెత్తింది. దీంతో ఎమ్మెల్యే గురువారం ఉదయం నుండి సాయంత్రం వరద ప్రభావిత ప్రాంతాలైన ఆజాద్‌నగర్, యువజనకాలనీ, రజకనగర్, శ్రీశ్రీన గర్, రుద్రం పేట ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో నడుములోతు నీళ్లలో ఎమ్మెల్యే పర్యటించి పరిస్థితిని సమీక్షించి బాధితులను పరామర్శించారు. వరద ప్రభావం మరింతగా పెరిగే అవకాశంవుందని ఇళ్లను ఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. పునరా వాస కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా వరద ప్రభావం తగ్గగానే నష్టాన్ని అంచనా వేసి అన్ని విధాలా అండగా వుంటామని ఎవరూ అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధి తులకు ఆహారం, నీరు అందుతున్న ప్రక్రియను పరిశీలించి స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి ఆయా ప్రాంతాల్లో అన్నదానం చేస్తున్న వారిని అభినందించారు. పరస్పరం ప్రజలు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో సహకరించుకో వాల్సి వుందన్నారు. అదేవిధంగా రుద్రంపేట పంచాయతీలో ఆక్రమణల మూలంగా వరదనీరు ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో ఆక్రమణల తొలగింపును ఎమ్మెల్యే దగ్గరుండి పర్యవేక్షించారు. నగరంలో ఆక్రమణలను ఉపేక్షించబోమని పేర్కొన్నారు. అంతకుమునుపు జిల్లా ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప, ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి కలిసి వరద ప్రాంతాలను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట నగరమేయర్ మహమ్మద్‌వసీం, డిప్యూటి మేయర్ కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, పలువురు కార్పోరేటర్లు, వైసిపి నేతలు వున్నారు.

## ముంపు బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మంత్రి,ఎమ్మెల్యే,ఎంపి



వరద పరిస్థితుల గురించి కలెక్టర్‌ను అడిగి తెలుసుకుంటున్న మంత్రి

**అనంతపురం రూరల్,అక్టోబర్13ప్రభాతవార్త:**

ముంపు బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,కలెక్టర్ నాగలక్ష్మి,ఎంపి గోరంట్ల మాధవ్,సీనియర్ నాయకుడు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.గురువారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయితీలోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక సర్పంచ్ తేజశ్వణీ, ఆర్‌డిఓ మధుసూధన్,తహాశీల్దార్ శ్రీధరమూర్తి,సిఐ విజయ్ భాస్కర్‌గౌడ్, ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్, పంచాయితీ కార్యద ర్శులు,ఎంపిటిసిలు, నాయకులు,మండల అధికారులతో కలసి మంత్రి,ఎమ్మెల్యే,కలెక్టర్,ఎంపి, పర్యటించారు. గత నాలుగు రాత్రి నుంచి పైతట్టు ప్రాంతాల్లో వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో నీటి ప్రవాహం అధికమై పై ప్రాంతాల్లోని చెరువులు నిండి మరువ పారుతుండంతో కక్కలపల్లి కాలనీ పంచాయితీలో గల లోతట్టు ప్రాంతాలల్లోని ఇండ్లలోకి వర్షం నీరు చేరిన కాలనీలో మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,కలెక్టర్ నాగలక్ష్మి,ఎంపి గోరంట్ల మాధవ్,వెంటనే ఆర్‌డిఓ మధుసూధన్,డీఎస్పీ శ్రీనివాసులు,సిఐ విజయ్ భాస్కర్‌గౌడ్, తహాశీల్దార్ శ్రీధరమూర్తి,ఎంపిడిఓ బాబా ఫకృద్దీన్‌లతో కలిసి పర్యటించి బాధితులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ ఇంత వర్షాలు రాలేదాని కాని నేడు అధిక వర్షాలు కురుస్తుండంతోనే అర్బన్,రూరల్ ప్రాంతాల్లో విపత్తు ఏర్పాడిందన్నారు. ఈ విపత్తులను ఎదుర్కోనేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత రెండు రోజులుగా తోపుదర్తి కుటుంబ సభ్యులు నాయకులు పూర్తి స్థాయిలో సహాయక చర్యలు అందిస్తు ఇండ్లలోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్న ప్రజలందరిని క్షేమంగా ఇండ్లలో నుంచి సురక్షిత ప్రాంతాలనికి తరలించారు.గత ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇవ్వకపోవడంతోనే వంక పోరంబోకు స్థలాల్లో ఇల్లు నిర్మించుకోవడం జరిగిందని ఈ పాపం అంత గత ప్రభుత్వమేదన్నారు. బాధితులందరికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటీ ప్రమాదాలు తలెతకుండా ప్రతి ఒక్కరికి జగనన్న కాలనీల్లో ఇంటీ స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్ని ఎమ్మెల్యే తెలిపారు.కాలనీలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించి ఆర్థిక సాయం రూ.2వేలును అందజేశారు. నా సోంత నిధులలో 3వేలు 25 కేజీల బియ్యం ప్యాకెట్‌ను బాధితుల ఇండ్ల వద్దకు వలంటర్లీ ద్వారా పంపిణీ చేస్తామన్నారు. అదే విధంగా వచ్చే మూడు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని కావున ప్రజలందరు అధికారులు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు, బిసి నాయకుడు ధనుంజయ యాదవ్,ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి,జెడ్పిటిసి చంద్రకుమార్,ఎంపిపి వరలక్ష్మి,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,మండల కన్వీనర్లు గోవిందరెడ్డి, పవన్,ఎంపిటిసిలు శ్రీనివాసులు,వడ్డే శ్రీనివాసులు ,సందీప్‌యాదవ్, వెంకటేశ్వర్లు, నాయకులు శ్యామ్‌సుందర్‌శాస్త్రీ,మాధన్న యాదవ్,ఈశ్వరయ్య, ఎంఆర్‌పిఎస్ రమణ,ఈఓఆర్‌డి అలివేలమ్మ,పంచాయితీ కార్యదర్శులు అశోక్‌బాబు, లక్ష్మినారాయణ,బాల,మహి,సచివాలయ,వలంటర్లీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ 342పై అధికారులతో ఎమ్మెల్యే దుద్దుకుంట సమీక్ష

**-1380 కోట్లతో కోడూరు-బుక్కపట్నం 47 కి.మీ.ల ఫోర్‌లేన్ రోడ్డు**



నేషనల్ హైవే 342 గురించి అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**పుట్టపర్తి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా కోడూరు నుండి బుక్కపట్నం వరకు ఎన్‌హెచ్ 342 నాలుగు లైన్ల రహదారికి సంబంధించి అధికారులతో పుట్టపర్తిఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సమీక్షించారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సుదీర్ఘంగాచర్చించారు. కోడూరు నుండి బుక్కపట్నం వరకు 47 కిలోమీటర్ల ఈ రహదారికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపామన్నారు. 1380 కోట్ల రూపాలయ అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. త్వరలో ఆమోదం పొందేలాచూడాలని అధికారులను ఆదేశించారు. ఈ ఫోర్‌లేన్ రహదారికి సంబంధించి యుటిలిటీషిఫ్టింగ్‌కు, ఎలక్ట్రికల్, ఆర్‌డబ్ల్యూఎస్, సత్యసాయి వాటర్ సప్లై, ఆయా శాఖలను సమన్వయం చేసుకొని అంచాలను త్వరగా సిద్ధం చేసి పంపాలని కోరారు. ఈ హైవే నిర్మాణానికి సంబంధించి టెండర్లను త్వరగా పిలిచి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇప్పటికే హైవేకి సంబంధించి మార్కింగ్ ఇవ్వడం జరిగిందని, భూ సేకరణకు సంబంధించి రెవెన్యూ అధికారులు నివేదికలు సిద్ధం చేశారన్నారు. పుట్టపర్తి నియజోకవర్గ రూపురేఖలేకాక ఆంధ్రప్రదేశ్, బెంగుళూరు ప్రాంతాలను కలుపుతూ 70 కిలోమీటర్లకు పైగా దూరం తగ్గి ఐదుగంటలకుపైగా సమయం కలసి వస్తుందన్నారు. భగవాన్ సత్యసాయి బాబా అవతరించిన పవిత్ర పుట్టపర్తికి అనుసంధానంగా అద్భుతంగా రోడ్డు రాబోతోందని, పుట్టపర్తి పర్యటన నిమిత్తం జాతీయ రహదారుల శాఖ మంత్రినితిన్ గట్కారి పుట్టపర్తికి విచ్చేసినప్పుడు తాను చేసిన విన్నపం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అంగీకారంతో ఎన్.హెచ్342 గ్రీన్ ఫీల్డ్ హైవే రావడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గడ్కరి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

కేంద్రమంత్రి నితిన్ గడ్కారి గురువారం సాయంత్రిశ్రీసత్యసాయి జిల్లాలో నిర్మితం కానున్న ఎన్‌హెచ్ 342 గురించి ట్వీట్ చేయడం విశేష అంశంగా మారింది. ఆయన చేసిన ట్వీట్ ప్రకారం యధాతథంగా అనువాదం ఇలా ఉంది.

"ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా ఎన్‌హెచ్-342లోని పుట్టపర్తి-కోడూరు సెక్షన్ నుండి ఇప్పటి వరకు 2 లేన్ రోడ్‌ను 4లేన్‌తో పేవ్డ్‌షోల్డర్స్‌కు పునరావాసం మరియు అప్‌గ్రేడేషన్ ప్రాజెక్టు మొత్తం రూ.1318.57 కోట్లు, ఇపిసి మోడ్‌లో మొత్తం 47.65 కి.మీ.ల పొడవు మరియు 2 సంవత్సరాల నిర్మాణ కాలం పూర్తయిన తరువాత ప్రధాన పట్టణాలైన పుట్టపర్తి మరియు బుక్కపట్నంలకు ఈ స్ట్రెచ్ మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. ఇది పుట్టపర్తిలోని అంతర్జాతీయ ఖ్యాతిగల సుప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రాలను కలుపుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వివిధ ఇతర రాష్ట్రాల ప్రజలకు మరియు వివిధ దేశాల రోగులకు సేవలు అందించే ప్రపంచ స్థాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి కనెక్టివిటిని కూడా పెంచుతుంది."

# అనంతపురానికి వరద ముప్పు



నడిమివంక వద్ద నీటిలో మునిగిపోయిన గంగమ్మగుడి

**- మూడు రోజులుగా వర్షం దంచుడే..దంచుడు**
**- నిండుకుండలా చెరువులు**
**- నడిమివంక నిలువునా ఆక్రమణలు**

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా అంటేనే కరువులకు ప్రసిద్ధి. ఎప్పుడూ వర్షాభావంతో విలవిలలాడుతుండేది. ఈ ఏడాది అందుకు విరుద్ధం, వద్దుబాబోయ్ వర్షాలు అనే రీతిలో వర్షాలు పడుతున్నాయి. అనంతపురం జిల్లాలో ఎక్కడ చూసినా చెరువులు నిండుకుండలా తయారయ్యాయి. ఏ చెరువు ఎప్పుడు తెగుతుందో అన్న భయం చెరువులోతట్టు ప్రాంతాల్లో వున్న ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అనంతపురం నగరం శివారు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణ నడిబొడ్డున వున్న 4,5,6 రోడ్లలోకి నీరు వచ్చాయంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా గురువారం రాత్రి జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. అనంతపురంలో 152 మిల్లీమీటర్లు, బుక్కరాయముద్రం 120, రాయదుర్గం 136, పెద్దప ప్పూరు 116, గుత్తి 98, యాడికి 83, పుట్లూరు 85, డి.హీరేహాల్ 65, విడపనకల్లు 58, ఉరవకొండ 56, బొమ్మనహాల్ 50 మిల్లీ మీటర్ల వర్షం కురిసిం ది. ఈ విధంగా ఎక్కడ చూసినా మంచి వర్షాలు పడ్డాయి. ఈ వర్షాల ప్రభావం అనంతపురం నగరానికి సమస్యగా తయారైంది.



ప్రాణాలకు తెగించి కాపాడుతున్న డిఎస్‌పి శ్రీనివాసులు, తదితరులు

ఇందులో భాగంగా బుక్కరాయసముద్రం వద్ద అనంతపురం చెరువు ప్రవాహం ఎక్కువై ఓ సిమెంట్‌ట్యాంకర్ నీటి ప్రవాహంలో కొట్టుకపోయింది. ఈ సంఘటనలో డ్రైవర్‌ను ప్రాణాలతో పోలీసులు రక్షించారు. ప్రధానంగా పట్టణ నడిబొడ్డున వున్న నడిమివంక నిలువునా ఆక్రమణకు గురైంది. నడిమివంక పెద్దస్థాయి వంకలా వుంది. 6వరోడ్డు ప్రాంతంలో 120 మీటర్లు వెడల్పు వుండేది. ఎగువభాగాన, దిగువభాగాన 20 మీటర్లు కూడా లేదంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. పెరిగిపోతున్న నగర జనాభాకు తగ్గట్లు పాలకులు ఇళ్లపట్టాలు ఇవ్వకపోవడం వల్ల నడిమివంకను ఎగువభాగం, దిగువభాగాన్ని పేదలు ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ విధంగా నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు కూడా ఇచ్చారు. 6వరోడ్డు వద్ద 120 మీటర్లు వెడల్పు వున్న



నడిమివంక ఉధృతంగా పారుతున్న దృశ్యం

నడిమివంక రుద్రంపేట వద్ద 20 మీటర్లు కూడా లేదంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. నడిమివంక పైభాగం నుండి కింద భాగం వరకు ఆక్రమణలు తొలగించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఆక్రమణలు తొలగించి నిరాశ్రయులకు జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా వుంది. భారీ వర్షాల వల్ల నడిమివంక ఆక్రమణకు గురికావడం వల్ల ఎన్నో కాలనీలు నీట మునిగాయి. ముఖ్యంగా రుద్రంపేట, చంద్రబాబుకాలనీ, వికలాం గులకాలనీ, ఆదర్శనగర్,



నీటిలో కొట్టుకపోతున్న సిమెంట్ ట్యాంకర్

జాకీర్‌కొట్టాల్, సుందరయ్యకాలనీ, 5వ రోడ్డు, 6వరోడ్డు, రజకకాలనీ, రంగస్వామినగర్, మహదేవకాలనీ, శ్రీశ్రీనగర్, ప్రశాంతినగర్, తదితర కాలనీలు నీట మునిగాయి. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురువారం దగ్గరుండి రుద్రంపేట వద్ద వున్న మరువవంక ఆక్రమణలను తొలగించాల్సి వచ్చింది. రుద్రంపేట పైభాగంలో ఆలుమూరు చెరువు, కాట్నేకాలువచెరువు, కక్కలపల్లిచెరువు నిండుకుండలా వున్నాయి. ఆ చెరువులు తెగితే భవిష్యత్తులో పెద్ద ప్రమాదం అనంతపురం శివారు కాలనీలకు నష్టం జరిగే అవకాశం వుంది. గతంలో ఎప్పుడూలేని విధంగా అనంతపురం శివారు కాలనీల్లో పడవలు, రబ్బర్‌ట్యూబులపై వెళ్లి బాధితులను పిలుచుకుని రావడం, ఆహారం పొట్లాలు పంపిణీ చేయడం లాంటివి చేస్తున్నారు. ఈ వరద నష్టాన్ని దృష్టిలో వుంచుకుని నడిమివంక, మరువవంక ఆక్రమణలు తొలగించే విషయంలో తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## అధైర్యపడకండి మీకు అండగా ఉంటాం

**- ప్రతి ఒక్కరికి జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తాం**

**- ముంపు వరదబాధితులకు సిఎం జగన్ ప్రకటించిన తక్షణసహాయం పంపిణీ చేసిన మంత్రి ఉషాశ్రీచరణ్**

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో**

అధైర్యపడకండి మీకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా వుంటుందని, జగనన్న కాలనీల్లో ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మిస్తామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్ బాధితులకు భరోసా కల్పించారు. అనంతపురం జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం సుందరయ్య కాలనీలో నీట మునిగిన ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యలను మంత్రి పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తక్షణసహాయంగా బాధిత కుటుంబాలకు ప్రకటించిన ఒక్కొక్క కుటుంబానికి 2 వేల రూపాయల చొప్పున కాలనీవాసులకు పంపిణీ చేశారు. అనంతరం దుప్పట్లు అందచేసి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్

## పంట నష్టం పై ప్రభుత్వానికి విన్నవిస్తాం

**- ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే**



నీటమునిగిన పంటపొలాలను ట్రాక్టరులో వెళ్లి పరిశీలించిన ఎమ్మెల్యే పద్మావతి

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 13 ప్రభాతవార్త**

అకాల వర్షాలు అనంతపురం జిల్లా లోని పలు ప్రాంతాలను అలాకుతలం చేవాయని తన నియోజకవర్గంలో జరిగిన పంట నష్టం వివరాలను సేకరించి ప్రభుత్వానికి విన్న విస్తామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.గురువారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కె.చెదుళ్ళ,పి.చెదుళ్ళ గ్రామాల్లో వరదకు ముంపునకు గురైయిన ప్రాంతాల్లో పర్యటించారు.అయితే అక్కడికి వెళ్లే మార్గాలన్ని దాదాపు వరద నీటితో మునిగిపోయినవి ట్రాక్టర్ మీద వెళ్లి నీటమునిగిన పంట పొలాలను పరిశీలించారు.రైతులను,ప్రజలను పరామర్శించి వారికి కావలసిన నిత్యవసరాలను తక్షణమే అందించాలని అదికారులను ఆదేశించారు.అవసరమైతే వరద ముంపు ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షత ప్రాంతాలకు తరలించేందుకు అవసర మైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.దెబ్బతిన్న పంటలు చిక్కుడు,మామిడి,పత్తి,వేరుశనగ,వరి దాదాపు 300 ఎకరాల్లో పంట నీటమునిగిందని అదికారులు అంచనా వేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసిపి నాయకులు ఆలూరి రమణరెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి,కాలవ నారాయణస్వామి,సర్పంచు శ్రీనివాసరెడ్డి, రుషింగప్ప, తదితిరులు పాల్గొన్నారు.

03ATP13.qxd:03ATP13.qxd 14/10/22 11:14 PM Page 1



# పంచాయతీ కార్యదర్శుల పోస్టులు భర్తీ చేయండి

## - ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల లక్ష్యాలను త్వరితగతిన పూర్తీ చేస్తాం

## - జిల్లా కలెకటర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా,
అక్టోబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:
శ్రీసత్యసాయి జిల్లాలో ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల పోస్టులను భర్తీ చేయవలసిందిగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టబర్ బసంత్‌కుమార్ కోరారు. విజయవాడనుండి గురువారం పిఆర్అండ్ఆర్‌డి ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భవన నిర్మాణాలు, జల్‌జీవన్ మిషన్, పారిశుధ్యం పలుఅంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారుల సమీక్ష నిర్వహిస్తూ ప్రతి రోజూ ప్రగతిని చూపుతున్నామన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణంలో నిర్దేశించిన లాక్ష్యాలను త్వరితగతిన పూర్తీ చేస్తామని తెలిపారు. శ్రీసత్యసాయిజిల్లాలోని అన్ని డివిజన్లలో పంచాయతీ అధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయవలసిందిగా కోరడంతో పాటు పుట్టపర్తి డివిజన్ నందు డివిజన్ పంచాయతీ అధికారిని త్వరితగతిన నియామకంచేపట్టాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక భవన నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఎస్‌డబ్ల్యూపిసి సెంటర్ల షెడ్‌లలో పని చేస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించాలన్నారు. శానిటేషన్ భవన నిర్మాణం పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, డ్వామా పిడి రామాంజినేయులు, పంచాయతీ రాజ్ శాఖ ఎస్‌సి ఇ.గోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్‌సిఇ రషీద్ ఖాన్, డి.వి.ఓ విజయ్‌కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ఎఎంసియు, బిఎంసియు నిర్మాణం చేపడుతున్నాం :** బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్‌లు (బిఎంసియు), ఆటోమెటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్(ఎఎంసియు)ల కొరకు భూసేకరణ పూర్తీ చేశామని, జిల్లా నందు 75 ఎఎంసియు, 9 బిఎంసియుల నిర్మాణం చేపడుతున్నట్లు కలెక్టర్ బసంత్ కుమార్ తెలియజేశారు. పుట్టపర్తి వీడియో కాన్ఫరెన్స్‌హాలులో కలెకట్ బసంత్‌కుమార్, డిసిఓ కృష్ణనాయక్, మార్కెటింగ్ ఎడి మూర్తి, మార్కెటింగ్ డిఇ రఘునాథ్, పశుసంవర్ధక శాక జెడి సుబ్రమణ్యంలతో కలసి విజయవాడ నుండి ఎంపిఎఫ్‌సి రాష్ట్ర మార్కెటింగ్ కమీషనర్‌ప్రద్యుమ్న,రాష్ట్ర సహకార శాఖ కమీషనర్ అహ్మద్‌బాబులు నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, జగన్న పాలవెల్లువ క్రింద జిల్లాలోని ఓడిచెరువు, కదిరి, నల్లచెరువు, గాండ్లపెంట, మండలాల పరిధిలోని 83 గ్రామాలలో పాలసేకరణ చేపడుతున్నామని, ప్రతి రోజూ 12 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఎంపిఎఫ్‌సి గోడౌన్‌లకు సంబంధించి మొదటి దశలో 72 మంజూరయ్యాయని, వాటిని పనులు జరుగుతున్నాయని, రెండవ విడతలో 55 ఎంపిఎఫ్‌సి గోడౌన్లు మంజూర య్యాయని వాటికి సంబంధించి స్థల సేకరణ పూర్త చేశామన్నారు. మూడవ దశలో మంజూరయ్యే ఎంపిఎఫ్‌సి గోడౌన్లకు భూసేకరణ ప్రక్రియచేపడుతున్నట్లు తెలియజేశారు.

**నాడు-నేడు పనుల పూర్తీకి అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం :** శ్రీసత్యసాయి జిల్లాలో నాడు-నేడు పనులను త్వరితగతిన పూర్తీ చేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ తెలిపారు. గురువారం విజయవాడ నుండి నాడు నేడు స్పెషల్ కమీషనర్ కాటమనేని భస్కార్, ఇన్ఫ్రా మురళీ, విద్యాశాఖ డైరెక్టర్ సురేష్‌కుమార్, విద్యాశాఖ చీఫ్ సెక్రెటరీ రాజశేఖర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 1089 పాఠశాలల్లో చేపడుతున్న నాడు-నేడు పనులను వేగవంతంగా చేపట్టేందుకుచర్యలు తీసుకుంటున్నామని, ఆయా పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, 10రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. బడి బయట ఉన్న పిల్లలను అందరినీ బడిలోకి చేర్పించేలాచూస్తామని, పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు 100 శాతం నమోదయ్యేలా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఈ వీడి కాన్ఫరెన్స్ ఐఇ కో ఆర్డినేటర్ దివాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి హుండీ లెక్కింపును పరిశీలించిన ఎమ్మెల్యే

కదిరి టౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త : ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీమత్ ఖాద్రీ నరసింహస్వామి దేవస్థానానికి సంబంధించి గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లెక్కింపు నిర్వహణ కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి సమక్షమున జరిగింది. 48 రోజులకు గాను శ్రీవారి హుండీ లెక్కింపు ఆదాయం రూ 60,79224 లక్షల ఆదాయం భక్తాదుల ద్వారా చేకూరినట్లు ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఛైర్మెన్ జెరిపిటి గోపాలక్రిష్ణలు తెలిపారు. పర్యవేక్షణ, తనిఖీ అధికారులుగా నరసింహారాజు, రొద్దం రవీంద్రరెడ్డిలు, ఏపిజిపి బ్యాంకు మేనేజర్ చలపతి తదితరులు ఆధ్వర్యంలో హుండీని లెక్కించడం జరిగింది.



శ్రీవారి హుండీ లెక్కింపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

# బీసీ వేల్ఫేర్ సూపరింటెండెంట్ వర్సెస్ ఉద్యోగులు

## - అటెండర్ల విషయంలో కార్యాలయంలోనే గొడవ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా బీసీ సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయంలో గురువారం ఉదయం అటెండర్ల విషయంలో సూపరింటెండెంట్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ల మధ్య గొడవ ముగ్గురు అటెండర్లలో ఒకరు సెలవులో వున్నారు. మిగిలిన ఇద్దరులో ఒకరు వ్యక్తి గత సమస్య వలను అధికారిణి అనుమతితో ఇంటికి వెళ్ళారు. మిగిలిన ఒక అటెండర్ అకౌంటెంట్ (జూనియర్) తన వద్దనే పెట్టుకోవడం జరిగింది. అతనికి కంప్యూటర్ ఆపరేటర్ వుంది. అయినా కూడా ఆ అటెండర్‌ను తమ పనులకు పంపడం లేదు. దీంతో సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్లు గత కొన్ని నెలలుగా అటెండర్ల పనులు కూడా చేసుకుంటున్నారు. తమకు అటెండర్లను ఏర్పాటు చేయాలని గత కొన్ని నెలలుగా సూపరింటెండెంట్‌కు చెబుతుంటూ ఆమె ఏమాత్రం పట్టిం చు కోలేదని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. తమకు అటెండర్లను కేటాయిం చాలని సూపరింటెండెంట్‌ను ఆ ముగ్గురు ఉద్యోగులు అడగగా...వాళ్ళు వచ్చినా ఏమి పని చేయరు, ఫోన్లు చూసుకుంటుంటారు, ఎందుకులే అని సూ పరింటెండెట్ నిర్లక్ష్యంగా సమా ధానం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో ఉద్యోగులు ఆవే దనకు లోనై...మేడమ్ మీరు ఈ జిల్లా కు వచ్చినప్పటికీ నుంచి అటెం డర్ల మీద ఎందుకు అంత కక్ష కడుతున్నారని ప్రశ్నించారు. ఉన్న అటెండర్లు సరిగ్గా పని చే యని చెప్పి హాస్టల్స్‌కు పంపి ంచారు. దీంతో తమకు అటెండర్ లేరు. అసలు మేము సీనియర్, జూనియర్ అసిస్టెంట్లా? లేక అటెండర్లా?, తపాల ఇచ్చేకి కూడా మేమే పోవాళంటే ఎలా అని ప్రశ్నించారు. అయితే ఆ గొడవ కొంత సేపటికి ఉన్న ఫలంగా ఆగిపోయింది. ఈ విషయాన్ని వార్త విలేఖరి ఆ కార్యాలయం డీడీ ఖుష్బు కొఠారి దృష్టికి తీసుకెళ్ళగా...ఆ గొడవ తనకు తెలియదని, సమస్య ఏమిటో తెలుసుకొని పరిష్కరిస్తానని వివరణ ఇచ్చారు.



సూపరింటెండెంట్, ఉద్యోగులు గొడవ పడుతున్న దృశ్యం

# వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జెడి,ఎఓ,నాయకులు

అనంతపురం రూరల్,అక్టోబర్13ప్రభాతవార్త:
గత నాలుగు రోజులుగా కురుసిన వర్షాలకు అనంత రూరల్ మండలంలోని గ్రామాల్లో వేరుశనగ పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని రైతులు వైకాపా నాయకులు లోక్‌నాథ్‌రెడ్డి,వై.రామకృష్ణారెడ్డి కోరారు.అనంత రూరల్ మండలం కామారుపల్లిలో వర్షం వలన దెబ్బతిన్న వేరుశనగ,కందిపంట,వరి పంటలను జిల్లా వ్యవసాశాఖాధికారి చంద్ర నాయక్. రూరల్ మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేష్ ప్రసాద్ కామారుపల్లి వైకాపా నాయ కులు, రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ మండలంలోని గ్రామాల్లో వేరుశనగ పంట నష్టం వాటీలినట్లు ప్రాథమికంగా అంచనా వేశమన్నారు. వర్షాల వలన నష్టపోయిన వేరుశనగ పంట రైతులను అన్ని విధాన ఆదుకుని ప్రభుత్వం నుంచి వచ్చే సహాయ సహాకారాలు అందజేస్తామన్నారు. వైకాపా నాయకులు లోక్‌నాథ్‌రెడ్డి, వై.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి వేరుశనగ పంటను సాగు చేయడం జరిగిందని కాని పంట చేతికందే సమయంలో పంట దెబ్బతినడంతో రైతులం దరు తీవ్రంగా నష్టపోవడంతో పాటు కనీసం పశువుల మేతకు కూడా పనికి రాకూండా పోయి ందని బాధితరైతులు జెడి, ఎఓ ఎదుట వాపోయారు. తప్పుకు ఒడ న్యాయం చేస్తామని రైతుల కు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో రైతులు రోషిరెడ్డి, భా స్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మనో హార్, మల్లి కార్జున, పుల్లన్న, వెంకటేష్, వెంకట రామిరెడ్డి, నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




వేరుశనగ పంటను పరిశీలిస్తున్న జెడి, ఎఓ, వైకాపా నాయకులు

# వరద బాధితులకు అండగా పాములరాయి నేతలు

అనంతపురం రూరల్,అక్టోబర్ 13 ప్రభాతవార్త:
అనంత జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీలో జలదిగ్బంధంలో కురుకుపోయిన వరద బాధితులకు ప్రతి ఒక్క నాయకుడు అండగా ఉండాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు రాప్తాడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి,అనంత రూరల్ మండలం పాములరాయి గ్రామానికి చెందినవైకాపానాయకులురాయల్ విశ్వనాథ్,రామశేషయ్య, శ్రీనివాసులు,వెంకటరమణలు అండగా నిలిచి కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని దండోర కాలనీలోని వరద బాధితుకు స్థానిక నాయకులు డాక్టర్ శ్రీనివాసులు,వడ్డే శ్రీనివాసులులతో కలసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి అన్నం,వాటర్ బాటిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వితత్తుల సమయంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలకు అండగా నిలవడం మానవు సహజమని అందులో బాగం గానే నేడు కక్కలపల్లి కాలనీలోని వరద బాధితులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు.



అన్నదానం చేస్తున్న పాములరాయి నాయకులు తదితరులు

# వరద బాధితులకు అండగా జిల్లా పాస్టర్ప్ వెల్ఫేర్ అసోసియేషన్

అనంతపురం రూరల్,అక్టోబర్ 13 ప్రభాతవార్త:
అనంత జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనంత రూరల్ మండల పరిధిలోని గ్రామాలు జలదిగ్బంధంలో కురుకుపోయి అక్కడ నివసించే వరద బాధితులు ప్రజలకు జిల్లా పాస్టర్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,యేసుకృఫా మంధిరం నిర్వహుకులు ఒడ్డివారి నెహెమ్యా నాగ రాజు, యేసు కృఫామంధిరం పాస్టర్ నవీన్‌కుమార్,చర్చి సేవకులు అండగా నిలిచి రుద్రంపేట పంచాయితీలోని మోటరోదయ కాలనీలోని వంద మంది వరద బాధితులకు అలాగే కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని దండోర కాలనీలోని 100 మంది వరద బాధితుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి అన్నం ప్యాకెట్‌లు, వాటర్ బాటిల్ పం పిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్ను వలె నిపొరుగు వారిని ప్రేమించు అన్న యేసు క్రీస్తు ప్రభువు వారి బోధలను క్రీయలలో చూపించా రన్నారు.



అన్నదానం చేస్తున్న రెడ్డివారి నెహెమ్యా నాగరాజు తదితరులు

# భూమిరెడ్డి ప్రసాద్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధితులకు అన్నదానం

అనంతపురం సిటీ, అక్టోబర్ 13 ప్రభాతవార్త
నగరంలోని వరదబాధిత ప్రాంతాల్లో గురువారం భూమిరెడ్డి ప్రసాద్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. నగరంలోని 49వ డివిజన్ ప్రాంతంలో భూమిరెడ్డి ప్రసాద్‌రెడ్డి ట్రస్ట్ నిర్వాహకులు భూమిరెడ్డి సావిత్రి ఆ ధ్వర్యంలో బాధితులకు ఆహా రం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు లక్ష్మీకాంత్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వరదబాధితులకు అన్నదానం చేస్తున్న వైసిపి నేతలు

# తెదేపా ఆధ్వర్యంలో 500 కుటుంబాలకు ఆహారం మంచినీరు వితరణ

అనంతపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త బ్యూరో:
తెదేపా రాష్ట్ర నాయకుడు జె.ఎల్.మురళీధర్ సహకారంతో అనంతపురం పట్టణంలో వరదనీటిలో చిక్కుకున్న ఆజాద్‌నగర్, పార్వతమ్మ కాలనీ వాసులకు తెదేపా నాయకులు భోజనాలు, మంచినీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, మాజీ రాష్ట్ర కాపు డైరెక్టర్‌రాయల మురళీ, మాజీ నగర అధ్యక్షులుబోయ కృష్ణకుమార్, మణికంఠ, వెంకటాద్రి, లోక్‌నాథ్ బాబు, రాజీవ్ కాలనీకి చెందిన అనంతపురం పార్లమెంట్ మైనారిటీ కార్యద ర్శి వై.ఎస్.జిలాన్ బాషా, ప్రభాకర్‌రెడ్డి, అనిల్‌నాయుడు, కేశవరాయల్, ఇస్మాయిల్, ఫకురమ్మ, నూర్జాహాన్, చల్లా ఉమ, కృష్ణవేణి, నాయుడమ్మ, చంద్రమ్మ, జరీనా, వడ్డెవాని రమాదేవి, సులోచనమ్మ, వెంకటేష్, రాజుస్వామి, షెక్షావలి, అంకె గంగాద్రి శ్రీనివాసులు, వడ్డెమణి, భాస్కర్ తదితరులు పాల్గొని సహాయం అందించారు.



భోజనం, మంచినీరు అందిస్తున్న దృశ్యం

# వరదబాధితులకు అండగా టిడిపి నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్

అనంతపురం అర్బన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త
గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనంతపురం నగరంలో వరద నీటితో పలు కాలనీలు నీటమునిగి ప్రజలు తిండి, బట్టలు, విద్యుత్ సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నా యుడు ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, ఆధ్వర్యంలో 41, 45, 47, 48 డివిజన్‌లలో టిడిపి నాయకులు వరద బాధితులకు నిత్య వసర సరకులు, భోజన సదుపాయం, వాటర్ బాటిళ్ళు, వాటర్ పాకెట్లు, అందించారు. ముఖ్యంగా 48వ డివిజన్ నందు రజక కాలనీలో వృద్ధులను, పిల్లలను పున రావాస కేంద్రాలకు తరలించారు. స్వయంగా నగర అధ్యక్షుడు మారుతి కుమార్ గౌడ్ చిన్న పిల్లలను భుజాలపై ఎత్తుకొని తరలించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి స్వప్న, నగర ఉపాధ్యక్షులు మార్కెట్ మహేష్, సురేంద్ర రాయల్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



వరదనీటిలో వృద్ధురాలిని పునరావాస కేంద్రానికి తరలిస్తున్న దృశ్యం

# వరద బాధితులకు సహాయం అందించిన విద్యార్థులు

అనంతపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త బ్యూరో:
అనంతపురం రూరల్ పంచాయతీ రాజీవ్ కాలనీ ప్రక్కన ఉన్న రామయ్య కాలనీ. నడిమి వంక వరద కారణంగా మనిషిలోతు నీటిలో మునిగిపోవడంతో గుత్తిలోని "గేట్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్" కళాశాల డైరెక్టర్ వి.కె.వాణి చొరవతో ఆ కళాశాల విద్యార్థులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, మాజీ సైనికులతో కలసి సహా యం అందించారు. రామయ్య కాలనీ వాసులకు భోజన పాకెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం గౌరవాధ్యక్షులు వి.కె.రంగారెడ్డి, అధ్యక్షులు కెప్టెన్ షేకన్న, ప్రధాన కార్యదర్శి పట్నం ఉమామహేశ్వర రావు, తిమ్మారెడ్డి, రంగారెడ్డి, శివశంకర్, సుబ్రమణ్యం, నబిరసూల్, నరసింహులు, సురేష్, హుస్సేన్, నాగరాజు, కమ్మరి హరినాథ్ తదితరులు పాల్గొన్ని ప్రజలకు సహాయకార్యక్రమాలు చేపట్టారు. ప్రజల కోరిక మేరకు మూడురోజుల పాటు వారి సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు.



వరదబాధితులకు సహాయం అందిస్తున్న విద్యార్థులు దృశ్యం

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి




పంటను పరిశీలిస్తున్న జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

రాప్తాడు, అక్టోబర్ 13 (ప్రభాతవార్త)
అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్ రెడ్డి పేర్కొ న్నారు. రాప్తాడు మండల పరిధిలోని లింగనపల్లి గ్రామం రైతులు పల్లె వెక్రటామిరెడ్డి పల్లె అమర్‌నాథ్ రెడ్డికి చెందిన 10 ఎకరాలు కుళ్ళిపోయిన వేరుశనగ పంటను గురువారం పరిశ్రలించారు. ఐఊదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వేరుశనగ పంటతోపాటు టమోటా మిరప పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయని తెలియజేశారు. వేరుశనగ కట్టె కూడా పశు వులకు పనికిరాదు. కాయలు కూడా పూర్తిగా భూమిలోకి మొలకలు వచ్చి కుళ్లిపోతున్నాయని అన్నారు. వేరుశనగ పంటకు ఎకరాలకు రూ. 25 వేలు పంట నష్టపరిహారం చెల్లించాలన్నా రు. ఇప్పటికైనా మండల అధి కారులు గ్రామ స్థాయిలో పూర్తిగా పంట పొలాలు పరిశీ లించి పంట నష్టం అంచనా నివేదికలు ప్రభుత్వానికి వెంటనే పంపిం చాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్య క్షులు పోతులయ్య, సుబ్బిరెడ్డి, నారాయణరెడ్డి అమర్ నాథ్‌రెడ్డి, హనుమంతులు పాల్గొన్నారు.

# పత్తిరైతు పరిస్థితి దయనీయం..!

## : ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



దెబ్బతిన్న పత్తిపంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి, ప్రభాతవార్త
అధిక వర్షాలతో నియోజకవర్గంలోని పత్తిరైతులు కుదేలయ్యే పరిస్థితి తలెత్తిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. తాను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వెళ్లినప్పుడు నియోజకవర్గంలోని రైతులు తమ దెబ్బతిన్న పత్తిపంటను చూపుతూ ఆవేదనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. పెద్దవడుగూరు మండలంలో అధికంగా పత్తి సాగుచేశారని, ఆ తర్వాత యాడికి మండలంలో కూడా ఎక్కువగానే సాగుచేశారని ఆయన వివరించారు. వర్షాలకు గురై దెబ్బతిన్న పత్తి పంటలపై సంబంధిత అధికారులతో అంచనాలు తయారు చేయించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొనిపోతామని ఆయన అన్నారు. అక్కడక్కడ పత్తి రైతులు ఆపి తమ పరిస్థితిని వివరిస్తుండటం ఆలోచింపజేస్తోందని తెలిపారు.

# బాధితులకు రూ.50 వేలు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న జెడ్‌పిటిసి, తదితరులు

తాడిపత్రి అర్బన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలోని చిన్నపొలమడ గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి అద్దె లక్ష్మీ, మస్తాన్ దంపతుల ఇళ్లు కూలిపోయింది. దీంతో ఇంటిలో వున్న వస్తు, సామాగ్రి ధ్వంసమైంది. విషయం తెలుసుకున్న మండల జెడ్‌పిటిసి కురువ రమణమ్మ, రామశేఖర్ దంపతులు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు వారితో పాటు మండల వైస్‌ఎంపిపి పెద్దిరెడ్డి, సర్పంచు నాగేంద్రమ్మ, ఎంపిటిసి గురుస్రవంతిలు గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఎమ్మెల్యే 20 వేల రూపాయలు, జెడ్‌పిటిసి 20 వేల రూపాయలు, వైస్‌ఎంపిపి 10 వేల రూపాయలు మొత్తం 50 వేల రూపాయలను తక్షణ సాయం కింద బాధితులకు అందచేశారు. తదుపరి ప్రభుత్వం ద్వారా సహాయం అందేలా చూస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారపు రంగనాథరెడ్డి, ఉమ్మడి గురుప్రసాద్‌రెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయినాథుని పల్లకిసేవ



యల్లనూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం విశేషపూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# విద్యుత్‌షాక్‌తో కూలి మృతి

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మృతి చెందిన కార్మికుడు

పట్టణంలోని పాతకోటలో నిర్మాణంలో వున్న ఇంటిలో విద్యుత్‌షాక్‌తో కూలి మృతి చెందాడు. కూలి ఇనుప కడ్డీ తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి మృతి చెందినట్లు తెలిసింది. దీనిపై ఇంటి యజమాని తిరుపాల్ తనకేమి తెలియదని చనిపోయిన వ్యక్తి ఎవరో కూడా మాకు తెలియదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నాడు. అంటే ఒక నిండు ప్రాణం విలువ ఇంతేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా మృతి చెందిన వ్యక్తి వివరాలు ఇంకా మాకు తెలియరాలేదని దాట వేసే దోరణితో వ్యవహరిస్తున్నారు.

# బొమ్మేపర్తి గ్రామంలో పర్యటించిన ఎంపిపి



సహాయక చర్యలు చేపట్టిన ఎంపిపి

రాప్తాడు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో అధికారులతో కలిసి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అధిక వర్షా లతో చెరువులు, కుంటలు నుంచి వర్షపు నీరు బొమ్మేపర్తి గ్రామంలో ప్రవహిస్తు ండటంతో రాప్తాడుకు రాకపోకలు స్తంభించాయి. ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మీ సత్య నారాయణరెడ్డి జేసిబితో సహాయంతో చర్యలు చేపట్టారు. ప్రజలకు ఇబ్బందులు ఎదురు కాకుండా ఎంపిడిఓ, తహాశీల్దార్‌లు అప్రమ త్తంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాను న్న రెండు, మూడు రోజులలో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్ర జలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, కల్వర్టు లు, పడిపోయిన ఇళ్లను గమ నించి వారికి పునరావా సంకల్పించి సహాయ చర్యలు చేపట్టాలని అధికారులకు సూ చించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆనందరెడ్డి, ఎంపిడివో సాల్మన్ రాజ్, తహాశీల్దార్ లక్ష్మానాయక్, నర సింహారెడ్డి, సచివాలయ సిబ్బంది, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# చిత్రావతి నదీ పరివాహక ప్రాంతాలవారు అప్రమత్తంగా ఉండండి - తహాశీల్దార్

యల్లనూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త
మండలంలోని చిత్రావతి ఉధృతంగా ప్రవహిస్తోంది. నదీ పరివాహక ప్రాం తాల వారు అప్రమత్తంగా వుండాలని తహాశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల ముదిగుబ్బ డ్యాం నుండి పార్నపల్లి డ్యాంకు భారీగా వరద నీరు చేరిందన్నారు. దీంతో పార్న పల్లి డ్యాం నుండి గురువారం ఉదయం 3 గేట్ల ద్వారా 4600 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. కావునా నదీపరివాహక ప్రాంతాల్లోని పిల్లలు, వృద్ధులు, నదివైపు వెళ్లకుండా చూడాలన్నారు. ముఖ్యంగా యల్లనూరు - తాడిపత్రి వెళ్లే వాహనదారులు బ్రిడ్జిపైన నీరు ఎక్కువగా వస్తోందని కావునా రోడ్డు కోతకు గురైనదా లేదా చూసుకుని వెళ్లాలని తహాశీల్దార్ తెలిపారు.

